# ఉద్యోగాల పేరుతో ఉపాధ్యాయుడి మోసం

**విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయుడు ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మించి మోసాలు,**
**అక్రమాలు చేస్తున్న రంగు రాజమల్లు గారిని ఉద్యోగం నుండి తొలగించాలని DYFI సిద్దిపేట జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్ డిమాండ్**



**చేర్యాల:**

ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని పలువురు దగ్గర డబ్బులు తీసుకుని మోసం చేసిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు రంగు రాజమల్లు ను ఉద్యోగం నుండి తొలగించాలని DYFI సిద్దిపేట జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్ డిమాండ్ చేశారు మంగళ వారం రోజున చేర్యాల సంఘం కార్యాలయం లో వారు మాట్లాడుతూ విద్యా బుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయుడు ఉద్యోగాలు ఇప్పిస్తామని డబ్బులు వసూలు చేసి పలువురిని మోసం చేశాడని అలాగే రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ పలువురిని మోసం చేశాడని ,రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ డబ్బులు సంపాదించాలని చూస్తున్నాడని ఆరోపించారు విద్యార్థులకు విద్యాబుద్ధులు చెప్పాల్సిన ఉపాధ్యాయుడు అక్రమ మార్గం లో డబ్బులు సంపాదించాలని అనుకుంటున్నాడే తప్ప విద్యార్థులను తీర్చి దిద్దటానికి ఎలాంటి క ృషి చేయడం లేదని పలువురిని మోసం చేసి ఫోర్జరీ సంతకం తో చెక్ బ్యాంక్ లలో వేసుకున్నాడని లద్నూర్ ప్రైమరీ పాఠశాలలో విద్యను బోధిస్తూ ఏ ఒక్కరోజు కూడా సమయానికి పాఠశాల కి రావడం లేదని జనగామ జిల్లాకేంద్రం లో ఉంటూ వ్యాపారాలు చేసుకుంటూ కాలం గడుపుతున్నారని గతం లో కూడా మండల ,జిల్లా విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదులు చేశామని పలు పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు కూడా ఉన్నాయని FIR 625/2025 కూడా అయిందని సిద్దిపేట జిల్లా కలెక్టర్ విచారణ జరిపి విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు లేని యెడల విద్యార్థులను బాధితులను ఐక్య పరిచి కలెక్టరేట్ ముట్టడి కి పిలుపునిస్తామని వారు అన్నారు ఈ కార్యక్రమం లో DYFI జిల్లా నాయకులు స్వర్గం శ్రీకాంత్ ,తదూరి ప్రవీణ్ ,భాను తదితరులు పాల్గొన్నారు

# ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించిన ట్రాఫిక్ ఎస్ ఐ

**సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్...**



పోలీస్ కమీషనర్ ఆదేశానుసారం జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య స్కూల్ టెక్నో కరికలం బ్రాంచ్, విద్యార్థినీ విద్యార్థులకు ట్రాఫిక్ ఎస్ఐ విజయభాస్కర్ మంగళ వారం రోజున ట్రాఫిక్ ట్రాఫిక్ రూల్స్, రోడ్ సేఫ్టీ, మైనర్ వెహికల్ నడపడం వల్ల జరిగే ప్రమాదాలు వాటికి విధించే శిక్షలు, రాంగ్ రూట్లో బండి నడపడం మద్యం సేవించి బండి నడపడం మరియు రోడ్డు దాటేటప్పుడు రోడ్డుపై ప్రయాణించేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు పాటించవలసిన నియమాల పై విద్యార్థులకు వివరించి చెప్పడం జరిగింది, ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రాజిరెడ్డి ట్రాఫిక్ కానిస్టేబుల్ అనిల్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అధ్యాపకులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి...

## జిల్లా కలెక్టర్ కె.హైమావతి



**బెజ్జంకి,మేజర్ న్యూస్:**

మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హైమావతి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.హాజరు,ఓపి,మందుల ధ్రువీకరణ రిజిస్టర్లను పరిశీలించారు.వైద్య సిబ్బంది సెలవులపై ఆరా తీశారు.సరియైన కారణం ఉంటేనే పై అధికారుల అనుమతితో సిబ్బంది సెలవు తీసుకోవాలని విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఓపి రిజిస్టర్ లో ప్రతి రోగి యొక్క వివరాలు నమోదు చేయాలని మెడికల్ ఆఫీసర్ ను ఆదేశించారు.కేసుల నమోదు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు.అనంతరం ఆసుపత్రికి వచ్చినా రోగులతో సంభాషించి ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకుని చలి కారణంగా షుగర్,బీపీ వ్యాధులు రాకుండా డాక్టర్ సూచనల మేరకు మందులు వాడాలని,పోషకాహారం తీసుకుంటూ.నీరు ఎక్కువ తాగాలని రోగులకు కలెక్టర్ హైమావతి సూచించారు.



# సిద్దివినాయ ఆలయంలో పూజలు చేసిన ఎంపీ సురేష్ షెట్కార్

**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :**



సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండలం రేజింత్ గ్రామ సమీపంలోని శ్రీ సిద్దివినాయక ఆలయ జాతరోత్సవాల్లో భాగంగా ఆలయాన్ని మంగళవారం జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈసందరరేగా ఆయన ఆలయ పూజారులు పూర?కుంభంతో స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ ఆలయాలాభివ ృద్ధికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు. అందుకు ఆలయానికి తెలంగాణ రాష్ట్ర భక్తులే కాకుండా కరా?టక, మహారాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో హాజరవుతారన్నారు. అందుకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు చూడాలని ఆలయ కమిటీ సభ్యులకు, అధికారులకు సూచించారు. ఎంపీ వెంట మాజీ జడ్పీటీసీ శారదా భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.



# రైతు దినోత్సవ కార్యక్రమంలో ప్రముఖులకు ఘన సన్మానం.

**సంగారెడ్డి మేజర్ న్యూస్.**

సంగారెడ్డి జిల్లాలో నిర్వహించిన రైతు దినోత్సవ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందరరేగా మంజీర రైతు సమైక్య అధ్యక్షులు ప ృథ్వీరాజ్ గారిని, అలాగే రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సంగమేశ్వర్ ను ఘనంగా సన్మానించారు.ఈ సన్మాన కార్యక్రమాన్ని సంగారెడ్డి జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పట్లోళ్ల మల్లికార్జున పాటిల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. రైతుల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారానికి సంఘాలు ముందుండి పనిచేయాల్సిన అవసరం ఉందని ఈ సందరరేగా వక్తలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు, సంఘ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కడవేరుగు సర్పంచ్ ని సన్మానించిన పలువురు నాయకులు

**చేర్యాల మేజర్ న్యూస్ ....**

కడవేరుగు గ్రామ సర్పంచ్ తాళ్లపల్లి రమేష్ ని సన్మానించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పూర్మ ఆగం రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అందె నానిబాబు , సిపిఐ మండల కార్యదర్శి అందె అశోక్, కాసెట్టి ఉపేందర్, సుద్దాల లక్ష్మణ్, చింతల మల్లేశం నీరటి మహేందర్, పెండ్యాల రాజు నూతన సర్పంచ్ కి హ ృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

